తన గతంతో వర్తమానాన్ని పోల్చుకున్నఅతనికి కలిగిన కనువిప్పు?

# ఆంటీ

ఎస్.సరిగ
కథ

"ఆంటీ! ఆకలిగా ఉంది. అన్నం పెట్టండి. ఈ రోజు వండుకోవడానికి వీలుపడలేదు".

సుశీలకు అలవాటే ఇంత చనువుగా ఉండే కృష్ణ మాటలు ఆశ్చర్యంగా లేవు.

"చేతులు కడుక్కో" అంది. సుశీలకు కృష్ణ అంటే ఎంతో అభిమానం.

చేతులు కడుక్కోవడానికి డైనింగ్‌హాల్ లోకి అడుగుపెట్టిన కృష్ణ శేఖర్‌ను చూసి 'హాయ్ అంకుల్' అని పలకరించాడు.

కానీ తన భార్యతో చనువుకు ఓ హృదయం భగ్గున మండుతున్న విషయం కృష్ణకు తెలీదు. పలకరింపుగా పెదాలను బలవంతంగా చిరునవ్వు రూపంలోకి వంచాడు.

త్వరత్వరగా భోజనం ముగించి వెళ్లి సోఫాలో కూర్చుని పేపర్ తెరిచాడు. అతని మనసు పేపర్ చదవనని గోల చేస్తుంది.

కృష్ణ గురించే ఆలోచిస్తున్నాడు.

కృష్ణ బి.ఏ. సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. తను శేఖర్ వాళ్ల ఇంటిముందే రూం తీసుకుని ఉంటున్నాడు. కృష్ణ రోజూ పేపర్ చదవడానికి తప్పని సరిగా శేఖర్ వాళ్లింటికి వస్తాడు. శేఖర్ ఆఫీసు పనిమీద తిరుగుతూ ఉంటాడు కాబట్టి కృష్ణకు సుశీలతోనే ఎక్కువ చనువు.

సుశీలకు చుట్టుప్రక్కల వాళ్లతో మాట్లాడ్డం ఇష్టం ఉండదు. కారణాలన్నీ కృష్ణకు చెపుతుంది. కృష్ణ ఆమె దృష్టిలో ఓ మంచి స్నేహితుడు. అందుకే ప్రతి విషయాన్ని కృష్ణతో చర్చిస్తుంది.

* * *



ఆ రోజు శేఖర్ ఆఫీసులోకి వచ్చాడనే కాని మనసంతా భార్యమీదే ఉంది. అది ప్రేమ మాత్రం కాదు, కేవలం 'అనుమానం'. ఆఫీస్‌కు వచ్చి రెండు గంటలు కావస్తుంది. తనవర్క్ గురించి పట్టించుకొనే మూడ్‌లోలేదు. అందుక్కారణం కృష్ణ.

తన భార్యతో ఎంతో చనువు ప్రదర్శిస్తున్న కృష్ణను సహించలేకపోతున్నాడు.

తను లేనపుడు కూడ కృష్ణ ఇంట్లో తన భార్యతో మాట్లాడుతూ ఉంటాడు... అలా ఆలోచిస్తూ గతంలోకి తొంగి చూస్తున్నాడు శేఖర్.

* * *

తను ఇంటర్ చదివే రోజులవి.

అద్దె గది కోసం ఎంతగానో వెదికాడు. తన ఊరినుండి కాలేజీకి రావాలంటే కనీసం ముప్ఫయి కిలోమీటర్లు ప్రయాణం చేయాలి. ప్రతిరోజు తిరగటం వీలుపడదని రూం కోసం వెదుకుతున్నాడు. బ్రహ్మచారులకివ్వ మనే వాళ్లు కొందరైతే స్టూడెంట్స్‌కు ఇవ్వమనేవారు కొందరు. ఇంకొందరేమో పొయ్యి పెట్టేట్లయితే ఇవ్వం అంటున్నారు. మెస్‌లో తిని పడుకోవడానికి మాత్రమే రూం!

చివరికి ఓ ఇంటి ముందు వేలాడదీసి ఉన్న బోర్డ్‌తో ప్రాణాలు లేచివచ్చాయి. వెళ్లి తలుపు కొట్టాడు.

ఓ పాతికేళ్ల ఆంటీ వచ్చి తలుపు తీసింది. ఆమె చక్రాల్లాంటి కళ్లతో ఏమిట న్నట్లు సైగజేసింది.

'రూం ఉందన్నారూ.......' దీర్ఘం తీశాడు.

''రండి'' అంటూ లోపలికి ఆహ్వానించి ంది.

ఆమె వెనుకే నడుస్తున్న శేఖర్‌కు రూం ఎలా ఉన్నా తీసేసుకోవాలనే ఆలోచన పడింది. అందుక్కారణం రూమ్స్ దొరకక పోవడం కాదు. ఆ ఆంటీని చూస్తూ వెళ్లబుద్ధి కావడం లేదు.

ఆమె వెనకనుండి చూపులు బాణాల్లా వళ్లంతా మీటుతున్నాడు. ఆమె నడుస్తుంటే లయబద్ధంగా ఊగే జడ పిరుదుల మీద నాట్యమాడుతుంది.

''రూం వారానికి ఒకసారి కడకాలి. ప్రతిరోజు నీట్‌గా ఊడ్చుకోవాలి. అద్దె ప్రతినెలా ఒకటో తారీఖుకల్లా ఇవ్వాలి''.

ఇవేమీ వినిపించటం లేదు శేఖర్‌కు ఆమె అందాల్ని నిశ్శబ్దంగా కళ్లతోనే ఆస్వాదిస్తున్నా డు.

ఆమె చెపుతూనే ఉంది... ''అద్దె మూడువందల రూపాయలు'' ఎవరో చరిచి నట్లే 'ఆ..!' అన్నాడు.

అవును మరి ఒక్కరు సాఫీగా కాళ్లు చాపుకుని పడుకోలేరు. ''సరే'' అని చెప్పి రెండు రోజుల్లో రూంలోకి వస్తానని యాభై రూపాయలు అడ్వాన్స్ ఇచ్చాడు.

రెండవరోజే వచ్చి రూంలో చేరాడు.

మూడు రోజులు గమనించాడు..

కాని అంకుల్ కనిపించినట్లు లేదు. అర్ధరాత్రి కావస్తుంది. అందరూ నిద్రపో తూ ఉంటారు. సభ్యత కాదనిపించినా కిటికీలోనుండి తొంగి చూశాడు.

జీవితంలో మొట్టమొదటిసారిగా నగ్న శరీరాన్ని చూస్తున్నాడేమో కన్ను రెప్ప కొట్టడం మరిచిపోయాడు.

సన్నని బెడ్‌లైట్ కాంతిలో కూడా ఆమె అధరాలు మెరుస్తున్నాయి. కాంక్షతో కొనప ంటితో పెదాలను పట్టుకుంది. అందమైన ఆమె మెడలోని గొలుసు ఆమె వక్షస్థలంపై పడి మెరుస్తుంది.

శేఖర్‌కు ఆ గొలుసు కూడా అడ్డంగానే అనిపిస్తుంది.

ఆ సన్నని కాంతిలో కూడా వక్షస్థలం కాంక్షతో ఎగిరెగిరి పడుతున్నట్లు స్పష్టంగా అర్థం అవుతుంది. ఆమె తల క్రింద దిండు క్షణాల్లో ఎదపై చేరింది. అదుపు చేసుకోలేని తాపంతో వీగిపోతోంది. శేఖర్ నరాలు జివ్వుమంటున్నాయి.

ఆపలేని బాధ, తట్టుకోలేని టెన్షన్ గొంతంతా తడారిపోయింది. ఇంకా చూస్తూ ఊరుకోలేకపోతున్నాడు.

కాలింగ్ బెల్ కొట్టాడు.

రావడానికి ఐదు నిముషాలు పట్టింది. పలుచని నైటీ ఆమె అందాల్ని దాచలేకపోతుంది. శేఖర్‌కు నోట్లోంచి మాట పెగలటం లేదు.

''ఏమిటి?'' అడిగింది.

''మ.... మంచినీళ్లు. రూంలో అయిపో. ...'' పూర్తిచేయకముందే ఆమె ఇంట్లోకి వెళ్లింది.

పెళ్లయిందనే కాని ఒకే ఒక్కరాత్రి భర్తతో గడిపింది. భర్త క్యాంపులమీద వెళ్తుంటాడు. నెలరోజులకోసారి వస్తాడు.

శేఖర్‌ను ఇంట్లోకి పిలిచి కూర్చో అంది.

అక్కడ కూర్చోటానికి ఇంకొకటి లేక పోవడం వల్ల బెడ్‌మీదే కూర్చొన్నాడు. ఆమె వచ్చి తన పక్కనే కూర్చొని అమాంతం మీద వాలిపోయింది.


శేఖర్ మంచినీళ్లు... అని రెండుసార్లు అనేసరికి ఈ లోకంలోకి వచ్చి పడ్డాడు.

శేఖర్ ఆగలేకపోతున్నాడు.

ఆంటీలో కూడా నరాలు జివ్వుమంటున్నా కనిపించకుండా ప్రయత్నం చేస్తుంది.

అమాంతం వెళ్లి ఆంటీని కౌగలించుకున్నాడు శేఖర్.

శేఖర్ ఏమిటిది? వదులు... అంటూ విదిలించుకోబోయింది. కానీ ఆమె ప్రయత్నం విఫలమయింది. అతని చేతిలు ఆమెలో కోరికను నిద్రలేపుతున్నాయి. తను ఓడిపోయినట్లుగా అతడ్ని గాఢంగా కౌగిలించుకొని పెదాలపై ముంబించింది. ఆవురావురు



మంటున్న వాడికి పంచభక్ష పరమాన్నాలు పెట్టినట్లు కసికొద్దీ దూసుకుపోతున్నాడు.

ఆపై తన రూంలో ఏరోజు పడుకోలేదు శేఖర్. ప్రతిరోజు అంటే వాళ్లింట్లోనే....


* * *

సమయం మూడయినట్లుగా గడియార౦ మూడుసార్లు మోగింది. అంతటితో ఆలోచనల్లోంచి ఈ లోకంలోకి వచ్చి పడ్డాడు శేఖర్. ఇక ఉండలేకపోయాడు. ఇంట్లో ఏం జరుగుతుందో కృష్ణ, సుశీల ఏ స్థితిలో ఉన్నారో... వెంటనే బయలుదేరాడు. ఇరవై నిముషాల ప్రయాణాన్ని పన్నెండు నిముషాల లో ముగించి ఇంటికి కొంత దూరంలోనే సెల్ఫ్ ఆఫ్‌చేసి స్టాండువేశాడుస్కూటర్ని.

తలుపు దగ్గరకు వెళ్లగానే లోపల్నుంచి మాటలు వినపడుతున్నాయి. అవి సందేహం లేకుండా కృష్ణ, సుశీలవే. చెవులు రిక్కించి విన్నాడు.

''..... మా పిన్ని చనిపోయిన తరువాత మీరు పరిచయమయ్యారు. మీలో మా పిన్నిని చూసుకున్నాను. వంటింట్లో నిప్పంటుకొని ప్రమాదవశాత్తు మా పిన్ని చ...ని.. .పో...' గద్గదమైన స్వరంతో చెప్పుకుపోతున్నాడు కృష్ణ.

తనకు తెలియకుండానే శేఖర్ కళ్లవెంట నీళ్లు రాలుతున్నాయి. ఆ నీటిలో అనుమానపు పొరలు పూర్తిగా కరిగిపోయాయి. ★



డిజైన్: ఆర్.తారాబాలకృష్ణ (హైదరాబాద్)